స్వకృషి
సహకార ఉద్యమం

# వర్ధన్నపేట స్వకృషి మహిళా డేరి

ఇల్లంద గ్రామం, వర్ధన్నపేట మండలం, వరంగల్ జిల్లా - 506 313

## ప్రగతి నివేదిక: 2008-09

### 1. సహకార డేరీల ముఖ్య ఉద్దేశ్యం :

భారతదేశంలో వ్యవసాయం ముఖ్యమైనది. అందులో పాడి పరిశ్రమ ఒక భాగం. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు వ్యవసాయ దిగుబడి తగ్గే అవకాశం ఉంది. అందువలన గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు వ్యవసాయం తరువాత ఆదాయం కొరకు పాల ఉత్పత్తిపై ఆధారపడుతున్నారు. కానీ, పాల ఉత్పత్తిదారులు తాము ఉత్పత్తి చేస్తున్న పాలకు గిట్టుబాటు ధర పొందటం లేదు. వీరు పాలను గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు క్రమమైన సహకార వ్యవస్థ అవసరమని సహవికాస భావించింది. పాల ఉత్పత్తిదారుల నుండి నాణ్యమైన పాలను సేకరించి, సంసాధన చేసి, మార్కెట్‌లో అమ్మి, వారు సరఫరా చేసిన పాలకు సరసమైన ధర అందించుట ద్వారా వారి ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచడమే సహకార డేరీల ముఖ్య ఉద్దేశ్యం.

### 2. వర్ధన్నపేట స్వకృషి మహిళా డేరి:

వర్ధన్నపేట ప్రాంతంలోని ఇల్లంద గ్రామంలో రెండవ స్వకృషి మహిళా డేరిని సహవికాస ఏర్పాటు చేసింది. ఇల్లంద చుట్టూ 30 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 100 పాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు ప్రణాళిక రచించబడినది. వీటిలో 44 కేంద్రాల నుండి 900 లీటర్ల పాల సేకరణతో వర్ధన్నపేట స్వకృషి మహిళా డేరి 20 అక్టోబర్ 2006న ప్రారంభమైనది.

### 3. పాలసేకరణ:

డేరి ఆర్థిక సంవత్సరం 1 ఏప్రిల్‌తో ప్రారంభమై 31 మార్చితో ముగుస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో (2008-09) డేరి 10,39,245 లీటర్ల పాలను సేకరించింది. వీటి విలువ రూ 1,85,49,590లు. అంటే డేరి సగటున రోజుకు 2,847 లీటర్ల పాలను సేకరించింది. వీటి సగటు విలువ రూ 50,821లు. గరిష్టంగా పాలకేంద్రానికి లీటరు ధర రూ 21.42లు, కనిష్టంగా లీటరు ధర రూ 12.28లు, సగటున లీటరు ధర రూ 17.85లు డేరి చెల్లించినది.

### 4. పాల విక్రయం:

సేకరించిన పాలను డేరి సంసాధన చేసి 17,73,453 లీటర్ల టోన్డ్ పాలు [3% వెన్న (Fat) మరియు 8.5% వెన్న కాని ఇతర ఘన పదార్థాలు (SNF)] 500 మిల్లీ లీటర్లు, 200 మిల్లీ లీటర్ల పాకెట్లలో "స్వకృషి తాజా పాలు" అను పేరుతో వరంగల్ మార్కెట్లో అమ్మింది. డేరి సగటున రోజుకు 4,859 లీటర్ల టోన్డ్ పాలను అమ్మింది. వీటి విలువ రూ 91,656లు. అలాగే 18,250 కిలోల క్రీమును అమ్మింది. దీని విలువ రూ 18,72,066లు.

## 5. పాలబిల్లు చెల్లింపు:

డేరి ప్రతి 15 రోజులకు ఒకసారి పాలబిల్లును పాలకేంద్రాలకు చెల్లించుచుండెను. 2008-09లో 24 మార్లు పాలబిల్లు రూ 1,85,49,590ల మొత్తాన్ని సభ్యులకు బిల్లు పంపిణీ చేయడమైనది.

## 6. ప్రగతి పొదుపులు:

డేరి ప్రారంభమైనప్పటి నుండి అనగా అక్టోబరు 2006 రెండవ బిల్లు నుండి మే 2007 రెండవ బిల్లు వరకు ప్రతి 15 రోజుల పాలబిల్లులో 5% ప్రగతి పొదుపుల ఖాతాకు జమ చేయడం జరిగింది. జూన్ 2007 మొదటిబిల్లు నుండి జూన్ 2008 రెండవబిల్లు వరకు ప్రగతి పొదుపులను సేకరించకుండా సభ్యులకు పాలబిల్లు చెల్లించడం జరిగింది. పాలకేంద్రాలలో సభ్యులతో సమావేశాలను ఏర్పాటు చేసి ప్రగతి పొదుపుల ఉద్దేశ్యం, డేరిలో వాటికి గల ప్రాముఖ్యతను వివరించి తిరిగి మళ్ళీ జూలై 2008 మొదటి బిల్లు నుండి ప్రగతి పొదుపులను సభ్యుల నుండి సేకరించడం జరుగుచున్నది. ప్రగతి పొదుపుల ముఖ్య ఉద్దేశ్యాలు కింది విధంగా ఉన్నాయి:

- డేరి వ్యాపార వ్యవహారాల నిర్వహణకు కొంత నగదు అవసరం అవుతుంది. ఈ నగదు కోసం ఇతర సంస్థల నుండి అప్పు తీసుకొని వారికి వడ్డీ చెల్లించడం కంటే, సభ్యుల పాలబిల్లుల నుండి ప్రగతి పొదుపులను జమ చేసి, వీటిపై వడ్డీ చెల్లించడం ద్వారా సభ్యులకు, డేరీకి మేలు జరుగుతుంది.
- గేదెను పెంచి పాల ఉత్పత్తి చేయలేని వృద్ధాప్య సమయంలో తాను ప్రోగుచేసుకున్న ప్రగతి పొదుపులు ఆసరాగా ఉంటాయి.

31 మార్చి 2009నాటికి సభ్యుల ప్రగతి పొదుపులు రూ 20,14,297లు డేరీలో కలవు.

## 7. పాలకేంద్రాల మిగులు:

పాల కేంద్ర మిగులు మొత్తాలను డేరిలో సాధారణ పొదుపు ఖాతాలలో జమచేయును. వీటిపై డేరి 9 శాతం వడ్డీ లెక్కించి సాధారణ పొదుపు ఖాతాకు జమ చేయును. 31 మార్చి 2009నాటికి పాల కేంద్రాల సాధారణ పొదుపులు రూ 13,31,988లు డేరిలో కలవు. వీటి నుండి రూ 8,88,247లను 28 పాల కేంద్రాలలోని 2,230 సభ్యులకు బోనస్‌గా డేరి ఇస్తున్నది. బోనస్ సభ్యులకు గరిష్టంగా రూ 4,568లు, కనిష్టంగా రూ 100లను డేరి ఇస్తున్నది. ఈ నివేదికకు జతపరచిన పట్టికలో బోనసుకు సంబంధించిన వివరాలు ఇవ్వబడినవి.

## 8. మార్చి 2009 రెండవ బిల్లు వరకు బిల్లు చెల్లింపు విధానంలో ఎదుర్కొన్న ఇబ్బందులు:

- కొన్ని పాలకేంద్రాలలో సభ్యుల 15 రోజుల మొదటి పాలబిల్లు మొత్తాన్ని పర్యవేక్షకులు/గణకులు తమ వద్దనే ఉంచుకున్నారు. డేరి నుండి రెండవ పాలబిల్లు పొందిన తర్వాత అనగా నెల పూర్తి బిల్లు మొత్తాన్ని ఒకేసారి సభ్యులకు చెల్లించినారు.
- కొన్ని పాలకేంద్రాలలో సభ్యులు వాస్తవంగా పాలకేంద్రానికి పాలు పోయకున్నా, కొందరు గ్రామంలో నివసించకున్నా, వారి పేర్లపై పాలకేంద్రానికి పాలు పోసినట్లు పాలబిల్లు పట్టికలో రాసి పర్యవేక్షకులు/ గణకులు ఆ డబ్బును పొందినారు.
- పాలకేంద్రానికి డేరి చెల్లించవలసిన పాలబిల్లుకు సరిపడు మొత్తానికి గణకులు పాలబిల్లు పట్టికను తయారు చేసేవారు. కొందరు సభ్యులకు వాస్తవంగా వచ్చిన వెన్నశాతం కన్న ఎక్కువ వెన్న శాతాన్ని, కొందరు సభ్యులు పోసిన పాల కన్న ఎక్కువ పాలను సభ్యుల పాస్ పుస్తకాలలో నమోదు చేసి డేరి నుండి రావల్సిన మొత్తాన్ని పొందేవారు. దీనివలన పాలకేంద్రానికి వాస్తవంగా రావలసిన మిగులు రాలేదు.

- పాలకేంద్రానికి డేరి ఎంత మొత్తం చెల్లించినది, సభ్యులకు పాలకేంద్రం ఎంత మొత్తం చెల్లించవలసియున్నదన్న వివరాలు సభ్యులకు సరిగ్గా తెలియనందున, గణకులు తమకు తోచిన విధంగా సభ్యులకు బిల్లులు చెల్లించినారు. ఈ పద్ధతి వల్ల, సభ్యులకు అందవలసినంత రొక్కం వారికి అందలేదు.

**9. ఏప్రిల్ 2009 నుండి పాలకేంద్రాలలో నూతన పద్ధతుల అమలు:**

**(1) పాలబిల్లుల కంప్యూటరీకరణ:**

- సభ్యుల నుండి సేకరించిన పాల వివరాలను అనగా సభ్యత్వ సంఖ్య, లీటర్లు, వెన్న శాతం సభ్యుల వారిగా రాసి, పాల సేకరణ పట్టికలను ఏపూటకు ఆపూట పాల వ్యాన్ డ్రైవర్‌తో డేరికి పాల కేంద్రాలు పంపిస్తున్నాయి. ఇట్టి వివరాలను సభ్యుల వారిగా కంప్యూటర్‌లో డేరి నమోదు చేస్తున్నది.
- ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పాల సేకరణ పట్టికలను సభ్యుల వారిగా నమోదు చేసి, తదుపరి రోజు సాయంత్రం పాల వ్యాన్ డ్రైవర్‌తో పాలకేంద్రానికి డేరి పంపుతున్నది.
- పాలకేంద్రానికి పంపిన పట్టికలో ప్రతీ సభ్యురాలికి చెల్లించిన పాలధర, పాలవిలువ ఇవ్వబడుతున్నది. ఈ వివరాలను సభ్యుల పాసు పుస్తకములలో గణకులు రాస్తున్నారు.
- పాలబిల్లుల కంప్యూటరీకరణ వలన గతంలోవలె ప్రతి 15 రోజులకు పాలకేంద్రాలలో గణకులు పాలబిల్లు పట్టికలు తయారు చేయవలసిన అవసరము లేదు.

**(2) నెలవారిగా పాలబిల్లు చెల్లింపు పద్ధతి:**

- పాలబిల్లులను పాలకేంద్రాలకు నెలకు ఒకసారి 4,5,6,7 తేదీలలో డేరి పంపిణీ చేస్తున్నది.

**(3) ప్రగతి పొదుపులు:**

- సభ్యులవారిగా డేరిలోనే ప్రగతి పొదుపుల లెక్కలు నిర్వహించబడుతున్నాయి. సంవత్సరాంతమున ప్రగతి పొదుపులపై వడ్డీ కలుపబడుతుంది.

**10. కృత్రిమ గర్భధారణ కార్యక్రమం :**

శాస్త్రీయ పద్ధతులు తెలుసుకొని వాటిని పాటిస్తే పాల ఉత్పత్తి పెరిగి మంచి ఫలితాలను పొందవచ్చును. నాటు గేదెలను పోషించే కంటే సంకర జాతి గేదెలను పోషిస్తే బాగుంటుంది. సంకరజాతి గేదెల పాలలో వెన్నశాతం తక్కువగా ఉన్ననూ, పాల పరిమాణం ఎక్కువగా ఉన్నందున ఆదాయం ఎక్కువగా ఉంటుంది. కనుక, డేరి పరిధిలోని గ్రామాలలో ఉన్న నాటు గేదెలను, సంకర జాతి గేదెలుగా అభివృద్ధి చేసేందుకు కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని బాయిఫ్ (BAIF) అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో అక్టోబర్ 2006 నుండి సహవికాస నిర్వహిస్తున్నది.

**11. ఉచిత పశువైద్య శిబిరాలు:**

డేరి ఆర్థిక సహాయంతో బాయిఫ్ సంస్థచే 33 పాలకేంద్రాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాలలో దాదాపు 1500 రైతులకు చెందిన 2,750 గేదెలను పరీక్షించినారు. ఈ కింది సేవలు అందచేయబడినవి:

- ఎదకు రాని పశువులకు ఎదకు రావడానికి మందులు ఇవ్వడం
- దూడలకు నట్టల మందులు ఇవ్వడం
- చూడి పశువులను పరీక్ష చేయడం
- గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం

# వర్ధన్నపేట స్వకృషి మహిళా డేరి

పాలకేంద్రాలు సేకరించిన పాలు, విలువ, మిగులు, సభ్యులకు బోనస్, పర్యవేక్షకులకు, గణకులకు ప్రోత్సాహకాల వివరాలు (20.10.2006 నుండి 31.03.2009 వరకు)

| క్ర సం | పాల కేంద్రం సంఖ్య, పేరు | లీటర్లు | విలువ | 31.03.2009 నాటికి మిగులు | మిగులు నుండి | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | సభ్యులు | సభ్యులకు బోనస్ | పర్యవేక్షకులకు ప్రోత్సాహకం | గణకులకు ప్రోత్సాహకం |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 0610 పెరికేడు | 1,17,020 | 19,21,979 | 88,445 | 180 | 82,271 | 884 | 884 |
| 2 | 0910కట్ర్యాల | 55,932 | 8,58,093 | 85,202 | 104 | 78,001 | 852 | 852 |
| 3 | 0404 ఉప్పుగల్లు | 57,216 | 9,22,638 | 74,742 | 119 | 68,998 | 747 | 747 |
| 4 | 0102 తిమ్మాపూర్ (ఎం) | 1,32,937 | 22,21,943 | 68,879 | 115 | 52,999 | 689 | 689 |
| 5 | 0307 గర్నేపల్లి | 57,698 | 9,24,123 | 59,313 | 92 | 52,101 | 593 | 593 |
| 6 | 0810 నల్లబెల్లి | 85,369 | 13,64,393 | 59,021 | 141 | 52,113 | 590 | 590 |
| 7 | 0908 బొల్లికుంట | 93,976 | 14,60,800 | 53,355 | 101 | 46,101 | 534 | 534 |
| 8 | 0602 మైలారం | 52,554 | 8,47,261 | 52,558 | 128 | 48,206 | 526 | 526 |
| 9 | 0805 చౌటపల్లి | 96,030 | 14,71,759 | 49,861 | 96 | 46,098 | 499 | 499 |
| 10 | 0806 కొంకపాక | 84,828 | 12,77,828 | 43,955 | 101 | 38,998 | 440 | 440 |
| 11 | 0410 హిమ్మత్‌నగర్ | 20,138 | 3,41,623 | 38,822 | 76 | 31,975 | 388 | 388 |
| 12 | 0807గోపనపల్లి | 43,690 | 6,46,117 | 37,844 | 78 | 33,203 | 378 | 378 |
| 13 | 0103 కొండపర్తి | 1,54,614 | 23,02,847 | 36,586 | 125 | 31,194 | 366 | 366 |
| 14 | 0603 ఊకల్ | 49,791 | 7,81,587 | 35,648 | 85 | 29,098 | 356 | 356 |
| 15 | 0710 కొత్తూరు గుంటూరుపల్లి | 67,755 | 11,58,111 | 32,063 | 48 | 25,000 | 321 | 321 |
| 16 | 0304 బండౌతాపురం | 68,128 | 11,00,023 | 29,501 | 85 | 24,318 | 295 | 295 |
| 17 | 0512 ఇల్లంద | 84,108 | 14,18,188 | 28,932 | 90 | 24,098 | 289 | 289 |
| 18 | 0809 ఉప్పరపల్లి | 25,588 | 3,95,619 | 27,708 | 55 | 22,997 | 277 | 277 |
| 19 | 0712 ల్యాబర్తి | 56,143 | 9,06,111 | 23,146 | 72 | 18,608 | 231 | 231 |
| 20 | 0202 మల్లక్‌పల్లి | 61,143 | 9,29,213 | 19,547 | 59 | 15,696 | 195 | 195 |
| 21 | 0706 పర్వతగిరి | 31,957 | 4,79,540 | 16,954 | 45 | 13,477 | 170 | 170 |
| 22 | 0907 చెన్నారం | 75,501 | 12,11,381 | 13,000 | 50 | 10,099 | 130 | 130 |
| 23 | 0611 రాగన్నగూడెం | 25,775 | 3,98,570 | 11,899 | 28 | 8,210 | 119 | 119 |
| 24 | 0713 కొత్తపల్లి | 49,244 | 7,76,366 | 11,374 | 36 | 8,202 | 114 | 114 |
| 25 | 0308 ఉడుతగూడెం | 42,568 | 7,54,144 | 10,323 | 36 | 7,283 | 103 | 103 |
| 26 | 0909 కడారిగూడెం | 57,415 | 9,17,118 | 10,030 | 30 | 6,899 | 100 | 100 |
| 27 | 0310 రాంనగర్ | 37,788 | 5,66,573 | 9,786 | 31 | 7,101 | 100 | 100 |
| 28 | 0104 నర్సింహులగూడెం | 31,305 | 4,85,696 | 8,005 | 24 | 4,903 | 100 | 100 |
| | **మొత్తం** | **18,16,211** | **2,88,39,644** | **10,36,499** | **2,230** | **8,88,247** | **10,387** | **10,387** |